ప్రకృతి ప్రేమికుడికి సన్మానం

రాజశేఖర్‌ను సన్మానిస్తున్న జలాల్

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 8: ప్రకృతి ప్రేమికుడు మొక్కల రాజశేఖర్‌ను స్వయంగా దేశ ప్రధాని ప్రశంసించడం కొత్తగూడానికే గర్వకారణమని 'సేవ్ కొత్తగూడెం సేవ్ మున్సిపాలిటీ' కన్వీనర్ జలాల్ అన్నారు. మంగళవారం మొక్కలు రాజశేఖర్‌ను ఆయన కలిసి ప్రత్యేకంగా అభినందించారు. ఆయనతో కలిసి మొక్కలు నాటారు. శాలువ కప్పి సత్కరించి ఆయన చేస్తున్న ప్రకృతి యజ్ఞాన్ని కొనియాడారు. రాజశేఖర్ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కలు నాటాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో వేణు మహేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్‌గా లకావత్

భద్రాచలం, అక్టోబర్ 8: జిల్లా విజిలెన్స్ కమిటీ మెంబర్‌గా భద్రాచలానికి చెందిన లకావత్ వెంకటేశ్వర్లును జిల్లా కలెక్టర్ జితేష్ వీ పాటిల్ మంగళవారం నియమించారు. ఈ సందర్భంగా లకావత్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

డ్వాక్రా మహిళలకు చెక్కుల పంపిణీ

దమ్మపేట, అక్టోబర్ 8: మండల కేంద్రంలోని టీడబ్ల్యూఆర్ఎస్ పాఠశాల ఆవరణలో బ్యాంకు లింకేజీ ద్వారా 57 గ్రామాల్లోని 1,333 మంది స్వయం సహాయక మహిళలకు మంజూరైన రూ.5.78కోట్ల విలువైన చెక్కులను ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మంగళవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్వయం సహాయక బృందాల సభ్యులు, బ్యాంకు అధికారులు, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

పండుగకు ఊరికెళ్తే సమాచారమివ్వండి

సారపాక, అక్టోబర్ 8: దసరా పండుగకు ఎవరైనా ఊరికెళ్తే వెళితే దొంగతనాలు జరగకుండా పోలీసులకు సమాచారం ఇవ్వాలని బూర్గంపహాడ్ ఎస్సై రాజేశ్ అన్నారు. మంగళవారం ఆయన పోలీసు స్టేషన్‌లో మాట్లాడారు. బంగారం, వెండి ఆభరణాలు, డబ్బులు బ్యాంకుల్లో భద్రపర్చుకోవాలన్నారు. గ్రామాల్లో కొత్త వారు, అనుమానితులు ఎవరైనా సంచరిస్తే పోలీసులకు 100కు డయల్ చేసి సమాచారం అందించాలని పేర్కొన్నారు.

ఫ్యామిలీ డే సందర్భంగా ఆటల పోటీలు

రామవరం, అక్టోబర్ 8: ఫ్యామిలీ డే, బతుకమ్మ వేడుకలు 2024 సందర్భంగా కొత్తగూడెం లేడీస్ క్లబ్ సభ్యులకు మంగళవారం రుద్రంపూర్ ఆర్‌సీవోఏ క్లబ్‌లో ఆటల పోటీలు నిర్వహించారు. సింగరేణి సేవా అధ్యక్షురాలు మధురవాణి శాలెంరాజు ముఖ్య అతిథిగా పాల్గొని ఈ పోటీలను ప్రారంభించారు. గెలుపొందిన వారికి ఫ్యామిలీ డే, బతుకమ్మ వేడుకల సందర్భంగా జీఎం బహుమతు అందజేస్తారన్నారు. కార్యక్రమంలో లేడీస్ క్లబ్ సెక్రటరీ సునీత, సేవా సమితి కో ఆర్డినేటర్ సాగర్ పాల్గొన్నారు.

తులశమ్మ చెరువు మరమ్మతులు చేయాలి

దుమ్ముగూడెం, అక్టోబర్ 8: తులశమ్మ చెరువు మరమ్మతులు చేయాలని దీంతో పాలూరిపేట, గంగవరం, కొత్త నారాయణరావుపేట గ్రామాల రైతులకు సాగునీరు అందించవచ్చని సీపీఎం మండల కార్యదర్శి కారం పుల్లయ్య ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం పాలులూరిపేటలో భద్రయ్య అధ్యక్షతన జరిగిన సీపీఎం మహాసభలో ఆయన మాట్లాడారు. పోడుభూములకు పట్టాలు ఇచ్చి ఆదివాసీ రైతులు ప్రతిఒక్కరికీ త్రీఫేజ్ కరెంటు సౌకర్యాన్ని ఉచితంగా అందించాలన్నారు. కార్యక్రమంలో నాయకులు మడివి అర్జున్, సరియం ప్రసాద్, సీతారామయ్య, సుబ్బయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఆదివాసీలకు నిత్యావసర వస్తువులు అందజేత

చర్ల, అక్టోబరు 8: మండలంలోని రామచంద్రాపురం ఆదివాసీలకు రాహుల్ విజ్ఞాన్ విద్యాలయం అధినేత డాక్టర్ డీఎన్ కుమార్ కుమారుడు రాహుల్ జయంతి సందర్భంగా మంగళవారం నిత్యావసర వస్తువులు అందజేశారు. విద్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పోడుభూములకు పట్టాలు ఇవ్వాలి

ములకలపల్లి, అక్టోబర్ 8: ఎన్నికల సమయంలో నిలిచిన పోడుభూములకు పట్టాలు వెంటనే ఇవ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాడు. మంగళవారం మండలంలోని మాదారం గ్రామశాఖ సభలో ఆయన మాట్లాడారు. పోడు పట్టాలు లేని వారిపై ఫారెస్టు అధికారులు నిర్బంధం చేస్తున్నారని, ఎన్నికల సమయంలో పట్టాలు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ నాయకులు ఇప్పటి వరకు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. అనంతరం గ్రామశాఖ కార్యదర్శిగా ఊకంటి రవికుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో అన్నవరపు సత్యనారాయణ, ముదిగొండ రాంబాబు, ఊకంటి రవికుమార్, పొడియం వెంకటేశ్వర్లు, గౌరి నాగేశ్వరరావు, రావుజా, వినోద్, వెంకట్రావ్, ఇందిర, నీలా, నాగబాబు, సత్యం, పురుషోత్తం పాల్గొన్నారు.

తోగ్గూడెంలో క్వారీ వ్యవస్థను రద్దు చేయాలి

పాల్వంచ రూరల్, అక్టోబర్ 8: తోగ్గూడెం ఏజెన్సీ ప్రాంతంలో గిరిజన చట్టాలు అపహాస్యం అవుతున్నాయని సేవాలాల్ సేన నాయకులు అన్నారు. గిరిజనేతరులు నిర్వహిస్తున్న క్వారీలపై విచారణ జరపాలని, ఎన్ని క్వారీలకు అనుమతులున్నాయో తెలపాలని డిమాండ్ చేస్తూ ఎంపీవో నారాయణకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో నాయకులు మాళోతు శివ నాయక్, శ్రీను, రమేశ్, సంతోశ్ పాల్గొన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

PLOT FOR SALE

★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 7569587521.
NT-338783

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 18K. 9160900024 / 9640400073.
NT-331785-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

వివిధ రూపాల్లో అమ్మవారి దర్శనం

అన్నపురెడ్డిపల్లి: పూజలు చేస్తున్న భక్తులు

అశ్వారావుపేట: పూజలు చేస్తున్న భక్తులు

టేకులపల్లి: పూజలు చేస్తున్న భక్తులు

అశ్వారావుపేట, అక్టోబర్ 8: దసరా శరన్నవరాత్రి వేడుకలు మంగళవారం ఆరో రోజుకు చేరాయి. అమ్మవారు శ్రీ సరస్వతీదేవీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేసి నైవేద్యాలు సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

ఐశ్వర్యలక్ష్మి అలంకారంలో..

అన్నపురెడ్డిపల్లి, అక్టోబర్ 8: స్థానిక శ్రీబాలాజీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం ఐశ్వర్య లక్ష్మీ అవతారంలో, శ్రీభ్రమరాంబ సమేత శ్రీమల్లికార్జున స్వామి ఆలయంలో అమ్మవారిని మహాలక్ష్మిగా అమ్మవారిని అలంకరించారు. అమ్మవారికి పూజలు చేసి, నైవేద్యాలు సమర్పించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

గౌరీదేవి అవతారంలో..

అశ్వారావుపేట టౌన్, అక్టోబర్ 8: దేవీశరన్నవరాత్రుల ఉత్సవాలలో భాగంగా అమ్మవారు శ్రీమాంగల్య గౌరిదేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారికి పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పట్టణంలోని పలు ఉత్సవ మండపాలలో అమ్మవారు వివిధ రూపాల్లో దర్శనమిచ్చారు.

దమ్మపేట: పూజలు చేస్తున్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

మహాలక్ష్మీదేవి అవతారంలో..

టేకులపల్లి, అక్టోబర్ 8: స్థానిక కోదండ రామాలయంలో కనకదుర్గ అమ్మవారు మహాలక్ష్మీదేవీ అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తుల పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

మహాలక్ష్మి అవతారంలో..

పర్ణశాల, అక్టోబర్ 8: దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా ఐదవ రోజు శ్రీమహాలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక అలంకరణ చేశారు. సాయంత్రం 4 గంటల నుంచి కుంకుమార్చన నిర్వహించి భక్తులకు అమ్మవారి తీర్థప్రసాదాలు అందజేశారు. కుంకుమార్చనలో ఆలయ అర్చకులు భార్గవాచార్యులు, నరసింహాచార్యులు, శ్రీరంగం వెంకటాచార్యులు, ఆలయ ఇంచార్జి అనిల్‌కుమార్ పాల్గొన్నారు.

హనుమాన్ విగ్రహానికి పంచామృతాభిషేకం

పాల్వంచ రూరల్, అక్టోబర్ 8: దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా పెద్దమ్మతల్లి ఆలయంలో మంగళవారం నిత్యపూజలు నిర్వహించారు. ప్రాం గణంలోని హనుమాన్ విగ్రహానికి పంచామృతాభిషేకం జరిపారు. కనకదుర్గ అమ్మవారు భక్తులకు మహాలక్ష్మిదేవి రూపంలో దర్శనమిచ్చారు. యాగశాలలో ఏకాదశ రుద్రాభిషేకం, రుద్రహోమం కార్యక్రమాలు నిర్వహించారు.

పూజలు చేసిన ఎమ్మెల్యే, మాజీ ఎమ్మెల్యే

దమ్మపేట, అక్టోబర్ 8: భాగంగా దమ్మపేటలోని దారా మల్లికార్జునరావు కాంప్లెక్స్ వద్ద శివశక్తి యూత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో మంగళవారం అమ్మవారిని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, మాజీ ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు వేర్వేరుగా దర్శించుకుని పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

రూ.5 లక్షల కరెన్సీతో అమ్మవారి అలంకరణ

కరెన్సీ నోట్లతో అలంకరించిన అమ్మవారు

పాల్వంచ, అక్టోబర్ 8: పాల్వంచలోని ఆదర్శనగర్‌లో ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దేవి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా అమ్మవారికి మంగళవారం రూ.5 లక్షల కరెన్సీ నోట్ల తో అలంకరించారు. భక్తులు అమ్మవారిని దర్శించుకొని పూజలు చేశారు. కమిటీ సభ్యులు కడలి శ్రీనివాసరావు, ఇనపనూరి హిమవరుణ్, తాటికొండ రామకృష్ణ, పాకనాటి నరేశ్, కొండ్రాటి దుర్గాప్రసాద్, కల్లూరి ప్రదీప్, మామిడి జగదీశ్, పాకనాటి సురేశ్, చంద్ర వెంకటేశ్వరరావు, పేటేటి నరేశ్, ఆలస్యం వెంకటేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

భద్రాద్రి రామయ్యకు నిత్యకల్యాణం

భద్రాచలం, అక్టోబర్ 8: భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో మంగళవారం సీతారాములకు అర్చకులు నిత్యకల్యాణం నిర్వహించారు. గాలిగోపురానికి అభిముఖంగా ఉన్న ఆంజనేయస్వామివారికి ఉదయం పంచామృతాభిషేకం చేసి తమలపాకులు, సింధూరంతో పూజలు చేశారు. కల్యాణంలో పాల్గొన్న జంటలకు ప్రసాదాలు, శేషవస్త్రాలు అందజేశారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు నిధులు మంజూరు

చర్ల, అక్టోబరు 8: మండలంలోని కొడిపెగుంపు, లెనిన్‌కాలనీ, పెద్దమిడిసిలేరు-1, గొల్లగూడెం, మామిడిగూడెం అంగన్‌వాడీ కేంద్రాలకు ముఖ్యమంత్రి ప్రత్యేక నిధులు మంజూరు చేశారని చర్ల ఐసీడీఎస్ ప్రాజెక్టు అధికారి చైతన్య మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నిధులతో అంగన్‌వాడీ కేంద్రాలకు అవసరమైన బల్లలు, పిల్లల ఆటవస్తువులు, టీవీలు,బీరువాలు సమకూర్చి, అంగన్‌వాడీ కేంద్రాలను రంగులు వేశామని తెలిపారు.

దసరా వేళ.. కొత్తగూడెం కళకళ

భద్రాద్రి కొత్తగూడెం,అక్టోబర్ 8.(నమస్తే తెలంగాణ) : దసరా పండుగ వేళ కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా షాపులు, బజారులు అన్నీ కళకళలాడుతున్నాయి. ఒక వైపు బతుకమ్మ వేడుకలు.. మరోవైపు దేవి శరన్నవరాత్రులతో గ్రామాగ్రామాన ఆధ్యాత్మిక శోభ సంతరించుకొంది. జిల్లా కేంద్రంలో వీధులన్నీ రద్దీ అయిపోయాయి. గత ఏడాది కంటే ఈ యేడాది పెరిగిన ధరలను చూసి సామాన్యులు గగ్గోలు పెడుతున్నారు.

కొత్తగూడెంలో దసరా పండుగ సందర్భంగా బిజీ అయిన వ్యాపార సముదాయాలు

బాధిత కుటుంబాలకు పరామర్శ

బాధిత కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న వనమా రాఘవేందర్‌రావు

కొత్తగూడెం అర్బన్, అక్టోబర్ 8: మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డుల్లోని బీఆర్ఎస్ నాయకుల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు కుమారుడు రాఘవేందర్ రావు మంగళవారం పరామర్శించారు. రామాటాకీస్ ఏరియాకు చెందిన సీనియర్ నాయకుడు గుడివాడ రామలక్ష్మణ్ కొద్ది రోజుల క్రితం మృతిచెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు. రామలక్ష్మణ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. 5వ వార్డులో ఇటీవల మరణించిన బీఆర్ఎస్ కార్యకర్త పద్మ తల్లి కాంతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్యూన్‌బస్తీకి చెందిన మద్దెల వెంకట్ భార్య కనకలక్ష్మీ మృతికి సంతాపం తెలిపారు. రాఘవ వెంట నాయకులు వేముల ప్రసాద్, అంబుల వేణు, దూడల బుచ్చయ్య, బత్తుల వీరయ్య, అన్వర్‌పాషా, తలగు అశోక్, ఎండీ నిజాం, ఎస్‌కే హమీద్, పిల్లి కుమార్, బొందుగుల శ్రీధర్, బొమ్మిడి రమాకాంత్, నరేందర్, హైమత్ తదితరులు పాల్గొన్నారు.

సారపాక యువతికి మెడిసిన్‌లో సీటు

M.SUJITHA

సారపాక, అక్టోబర్ 8: సారపాక గ్రామానికి చెందిన మాడుగుల నర్సింహారావు, రమాదేవి కుమార్తె సుజిత నీట్ ప్రవేశ పరీక్షలో 453 మార్కులు సాధించి జయశంకర్ భూపాల్‌పల్లి జిల్లాలోని ప్రభుత్వ వైద్య కళాశాలలో మెడిసిన్ సీటు సాధించింది. సుజితకు ఎంబీబీఎస్‌లో సీటు రావడం పట్ల గ్రామస్తులు అభినందనలు తెలిపారు.

రేపు అమ్మవారికి కుంకుమాభిషేకం

దుమ్ముగూడెం, అక్టోబర్ 8: మండల కేంద్రమైన లక్ష్మీనగరం శ్రీకనకదుర్గమ్మ ఆలయంలోని అమ్మవారికి దుర్గాష్టమి, శ్రీదేవీశరన్నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని గురువారం ఉదయం 10 గంటలకు 151కిలోలతో కుంకుమాభిషేకం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మట్కా బుక్కర్ల అరెస్ట్

కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 8: మట్కా జూదం నిర్వహించే బుక్కర్లను త్రీటౌన్ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. పట్టణానికి చెందిన దినేష్, దుర్గా ప్రసాద్ బుకీలుగా వ్యవహరిస్తున్నారని సమాచారం అందడంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు వారిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకుని కొత్తగూడెం త్రీ టౌన్ పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు పోలీసులు సదరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

పేకాట స్థావరంపై పోలీసుల దాడి

పాల్వంచ రూరల్, అక్టోబర్ 8: మండలంలోని బసవతారక కాలనీ శివారు జామాయిల్ తోట లో పేకాట స్థావరంపై రూరల్ ఫోలీసులు మంగళవారం దాడి చేశారు. ఏడుగురు పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ. 14,140 నగదు, ఐదు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

అంతర్జాతీయ ప్రమాణాలతో 'అంకుర'

- ఖమ్మం గొరిల్లా పార్క్ దగ్గర 120 పడకలతో ఏర్పాటు
- నేడు ప్రారంభించనున్న మంత్రులు తుమ్మల, పొంగులేటి
- మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వున్నం కృష్ణప్రసాద్, డైరెక్టర్ డాక్టర్ రాకేష్ చల్లగుళ్ల

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న అంకుర మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వున్నం కృష్ణప్రసాద్

ఖమ్మం సిటీ, సెప్టెంబర్ 8 : అత్యుత్తమ, అధునాతన, నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలన్నీ ఒకేచోట కల్పిస్తూ అంతర్జాతీయ ప్రమాణాలతో ఖమ్మం జిల్లా ప్రజలకు అంకుర ఆసుపత్రిని అందుబాటులోకి తీసుకొచ్చామని మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వున్నం కృష్ణ ప్రసాద్, డైరెక్టర్ డాక్టర్ రాకేష్ చల్లగుండ్ల అన్నారు. మంగళవారం ఖమ్మంలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ గత కొన్నేండ్లుగా మహిళలు, పిల్లలకు సంబంధించి చారిత్రక వైద్యాన్ని అందిస్తున్న విషయం అందరికీ తెలిసిందేనన్నారు. పేద, ధనిక, ఉన్నతవర్గాలను దృష్టిలో పెట్టుకుని తమ సేవలను మరింత విస్తృతపర్చాలనే లక్ష్యంతో ఆసుపత్రిని ఖమ్మం నగరంలోని గొరిల్లా పార్క్ ఎదురుగా విశాలమైన భవనంలోకి మార్చామన్నారు. అధునాతన సౌకర్యాలతో కూడిన 'అంకుర'ను బుధవారం రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయ, ఎమ్మెల్యేలు జూలకంటి బ్రహ్మానందరెడ్డి, నిమ్మల రామానాయుడు అతిథులుగా వస్తున్నట్లు పేర్కొన్నారు. 'అంకుర హాస్పిటల్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్'కు దేశవ్యాప్తంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తోపాటు మహారాష్ట్ర, ఒడిస్సా రాష్ట్రాల్లోని మొత్తం 14 కేంద్రాలున్నాయన్నారు. వాటన్నిట్లో మొత్తం 1,800 పడకలుండగా, ఖమ్మంలో 120 పడకలతో అధునాతన ఆసుపత్రిని ఏర్పాటు చేశామన్నారు.

మొదటిసారిగా ఫెర్టిలిటీ సౌకర్యం..

నెలలు నిండకుండా పుట్టిన, నవజాత శిశువులకు అవసరమైన అత్యవసర వైద్యసేవలకు గాను ఖమ్మంలో తొలిసారిగా 24 పడకల ఎన్ఐసీయూ(పిడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్), 18 పడకల పీఐసీయూ(పిడియాట్రిక్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్) తమ అంకుర ఆసుపత్రిలో ఉన్నదని డాక్టర్ కృష్ణప్రసాద్ తెలిపారు. అదేవిధంగా మొదటిసారిగా 9ఎం ఫెర్టిలిటీ సౌకర్యాన్ని సైతం ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తున్నామని చెప్పారు. ఇన్‌ఫెర్టిలిటీ నివారణ దంపతులకు ఇదో వరంగా మారనుందన్నారు. చైల్డ్-ఫ్రెండ్లీ, మహిళలు, గర్భిణులకు ప్రశాంతమైన వైద్యసేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ప్రసవాల కోసం వచ్చే వారికి విలాసవంతమైన, సౌకర్యవంతంగా ఉండే సూటు రూమ్‌లు, పిండం సంరక్షణ, అధిక నాణ్యత కలిగిన ప్రినేటల్, పెరినాటల్ కేర్ వసతులు తమ అంకుర ఆసుపత్రిలో ఉన్నాయన్నారు. చైల్డ్ బర్త్ తరగతులు, గర్భిణులకు యోగా, ఆహారం, బ్రెస్ట్ ఫీడింగ్ వంటి ప్రత్యేక సౌకర్యాలను కల్పిస్తున్నామన్నారు. నొప్పి లేకుండా ప్రసవం, వాటర్ బర్త్(సహజ ప్రసవం), సిజేరియన్ వంటి అన్నిరకాల సేవలను మహిళల వ్యక్తిగత అవసరాలకు అనుగుణంగా నిపుణుల సంరక్షణలో అందిస్తామన్నారు. పిడియాట్రిక్, ప్రసూతి, గైనకాలజీ విభాగాల్లో నిపుణులైన వైద్యులు, శిక్షణ పొందిన నర్సింగ్ సిబ్బంది, ల్యాబ్, ఫార్మసీ 24గంటలపాటు అందుబాటులో ఉంటాయన్నారు. ఉమ్మడి జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో అంకుర ఆసుపత్రి డాక్టర్లు దుర్గాప్రసాద్, సందీప్‌రెడ్డి, స్పందన, పూజ, శ్రీనిధి పాల్గొన్నారు.

ఏడో రోజు వేపకాయల బతుకమ్మ

సారపాక: బసప్పక్యాంపు వద్ద ..

చండ్రుగొండ ప్రభుత్వ ఆసుపత్రిలో..

టేకులపల్లి: పంచాయతీ కార్యదర్శులు..

ఇల్లెందు రూరల్: బతుకమ్మ వేడుకల్లో సేవా అధ్యక్షురాలు నిమ్మి ఆనంద్, సేవా సభ్యులు

సారపాక, అక్టోబర్ 8: మండలంలోని సారపాక, బసప్పక్యాంపు, మసీద్‌రోడ్, ప్రగతి స్కూల్ సెకండ్ లైన్, వైఎస్ఆర్ స్ట్రీట్, ముత్యాలమ్మపేట, తాళ్లగొమ్మూరు, నాగినేనిప్రోలు రెడ్డిపాలెం, మోరంపల్లిబంజర గ్రామాల్లో ఏడవరోజు వేపకాయల బతుకమ్మ వేడుకలను మహిళలు నిర్వహించారు. మహిళలు అందమైన బతుకమ్మలను తయారుచేసి ఒకచోట చేర్చి వాటి చుట్టూ బతుకమ్మ గేయాలతో ఆడిపాడారు. అనంతరం బియ్యం పిండిని వేయించి వేప పండ్లుగా తయారుచేసి గౌరమ్మకు నైవేద్యంగా సమర్పించారు.

చండ్రుగొండ ప్రభుత్వాసుపత్రిలో..

చండ్రుగొండ, అక్టోబర్ 8: తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ అని మెడికల్ ఆఫీసర్ కనకతనూజ అన్నారు. మంగళవారం ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సిబ్బందితో కలిసి బతుకమ్మ సంబురాల్లో ఆమె పాల్గొన్నారు. మన సంస్కృతిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

టేకులపల్లిలో..

టేకులపల్లి, అక్టోబర్ 8: జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహిస్తున్న బతుకమ్మ వేడుకలకు మండలం నుంచి పంచాయతీ మహిళ కార్యదర్శులు బతుకమ్మలతో వెళ్ళారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పవిత్ర, చిట్టి సిద్ధాంతి, కవిత, దీప్తి, మీనకుమారి, రమాదేవి, కృష్ణకుమారి, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

సేవా సమితి ఆధ్వర్యంలో..

ఇల్లెందు రూరల్, అక్టోబర్ 8: ఇల్లెందు ఏరియా సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం సేవా సమితి కార్యాలయంలో సేవా అధ్యక్షురాలు నిమ్మి ఆనంద్, సేవా సమితి సభ్యులు బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. దేశ, విదేశాల్లో బతుకమ్మ వేడుకలు అంబరాన్నంటే విధంగా నిర్వహించుకోవడం తెలంగాణ కీర్తి వైభవాన్ని చాటి చెపుతుందన్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

గ్రామస్తుడిని హతమార్చిన మావోయిస్టులు

ఘటనా స్థలంలో మావోయిస్టుల లేఖ

కొత్తగూడెం క్రైం, అక్టోబర్ 8 : పోలీస్ ఇన్ఫార్మర్ నెపంతో ఓ గ్రామస్తుడిని మావోయిస్టులు అతి దారుణంగా హత్య చేసిన ఘటన ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లాలో మంగళవారం వెలుగు చూసింది. వివరాలిలా ఉన్నాయి. బీజాపూర్ జిల్లా భోపాలపట్నం ప్రాంతానికి చెందిన తాటి కన్నయ్య అనే వ్యక్తిని మావోయిస్టులు సోమవారం రాత్రి ఎత్తుకెళ్లారు. తర్వాత గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో కన్నయ్యని అతి దారుణంగా హత్య చేసి మృతదేహాన్ని అక్కడే వదిలి వెళ్లారు. అంతేకాక ఘటనా స్థలంలో మావోయిస్టు పార్టీ మద్దేడ్ ఏరియా కమిటీ పేరుతో లేఖను వదిలారు. కన్నయ్య కొన్నేళ్లుగా పోలీస్ ఇన్ఫార్మర్‌గా పని చేస్తున్నందుకే ప్రజా కోర్టులో అతడికి శిక్ష విధించినట్లు పేర్కొన్నారు. సదరు గ్రామస్తుడి మృతి బాధ్యత బీజేపీ ప్రభుత్వానిదే అంటూ లేఖలో తెలిపారు. ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

15 లీటర్ల నాటుసారా పట్టివేత

సారపాక, అక్టోబర్ 8: అక్రమంగా ద్విచక్రవాహనంపై నాటుసారా తరలిస్తుండగా ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్న